


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 13-7-2025 పేజీలు : 12




### జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మిని కలిసిన భీమ్ గల్ న్యాయవాదులు

భీమ్ గల్, జూలై 11(విజన్ ఆంధ్ర) : భీంగల్ మండల కేంద్రంలో నూతన కోర్టు ఏర్పాటు చేసిన నేపథ్యంలో శుక్రవారం భీంగల్ న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జివిఎన్ భరత లక్ష్మి గారిని కలిశారు. ఈ సందర్భంగా వారితో కోర్ట్ ను పూర్తి స్థాయి సిబ్బంది తో త్వరగా ప్రారంభించాలని న్యాయమూర్తి గారిని కోరడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో భీమ్ గల్ న్యాయవాదులు చైతన్య, సురేష్, శ్రవణ్, శ్రీను, సంజీవ్, భూమన్న, ప్రకాష్ పాల్గొన్నారు.

# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

### మంత్రి పొన్నం ప్రభాకర్



నల్లగొండ: తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్.

15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని%ొ%అక్కడ ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలభిషేకం

→ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

→కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

నర్సాపూర్ 12 జూలై (విజన్ఆంధ్ర) స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర 3 లో...

## బీసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

→ ఆలూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం

→కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ముక్కెర విజయ్,

5 లో...

## గర్భిణీ స్త్రీ జీవితాలతో చెలగాటమాడుతున్న జోగులాంబ సెంట్రల్ ల్యాబ్

చూసి చూడనట్లు వదిలేస్తున్న జిల్లా వైద్యాధికారులు

5 లో...

## అయిజ కొత్త బస్టాండ్ దగ్గర ఐమాక్స్ లైట్స్ ను ఏర్పాటు చేయాలి

బిజెపి పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి

## పోచ్చేర సబ్‌సెంటర్ తనిఖీ చేసిన డి ఎం ఎన్ హెచ్ ఓ



అర్హతకి మించిన వైద్యం చేసిన ఆర్‌ఎంపి క్లినిక్ సీజ్

అనధికార వైద్యం ప్రమాదకరం- అధికారుల హెచ్చరిక

10 లో...

## రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు... తెల్లారే పరార్ అవుతాడు

సోనియాగాంధీ మీరిచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

షాద్ నగర్ లో సోనియా గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం



7 లో...

## లౌడ్ స్పీకర్లుపెట్టి స్పీడునడిపితేకఠినచర్యలుతప్పవు

### నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్

## నేలకొండపల్లిమండలటాక్టర్ డ్రైవర్లుఆటో డ్రైవర్లు




నేలకొండపల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ట్రాక్టర్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు. డెక్కులు లౌడ్ స్పీకర్ పెట్టి వాహనాలను స్పీడ్ గా నడిపితే కఠిన చర్యలు తప్పవని నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోలు ట్రాక్టర్లు రోడ్లమీద అధిక సౌండ్ చేస్తూ వాహనాలు నడిపితే ఇతరులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని. దానివల్ల యాక్సిడెంట్ జరిగే ప్రమాదం ఎక్కువ ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్లపై స్పీకర్లు పెట్టుకోకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా రోడ్డుపై వెళ్ళాలని సంతోష్ చెప్పారు. మరియు ట్రాక్టర్స్‌కి ఐరన్ వీల్స్ పెట్టి రోడ్లపై పోవడం వల్ల రోడ్లు డామేజ్ అయి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్లకు నష్టం కలుగుతుందని ట్రాక్టర్ డ్రైవర్లు కానీ ఓనర్లు కానీ సీసీ రోడ్డు లేదా బీటీ రోడ్లపై ఐరన్ వీల్స్ పెట్టి నడప వద్దని ఆయన చెప్పారు.స్పీకర్లలో అధిక సౌండ్ పెట్టి వేగంగా పోయే టాక్టర్ మరియు ఆటో డ్రైవర్లపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని ట్రాక్టర్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు గమనించాలని ఎస్ ఐ పి. సంతోష్ తెలిపారు .

## పందుల స్వైరవిహారం..పట్టించుకోరేం!

ముత్తారం,జులై 13(విజన్ ఆంధ్ర) ముత్తారం గ్రామంలో 1,2వ వార్డులలో పందుల స్వైర విహారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇళ్ల మధ్యలోకి చొరబడి హంగామా సృష్టించడంతో దుర్గందం వెదజల్లుతోంది.ఈ సమస్యపై గ్రామ కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని



స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ పందుల సమస్యతో విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

# మాణిక్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

ఇందూర్ నగరం : మాణిక్ భవన్ పాఠశాల పదోవతరగతి (1972 – 73 ) పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు మాణిక్ భవన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా, పూర్వ విద్యార్థిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది. అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు సుబ్బారావు, కృష్ణారావు గార్లను సన్మానించడం జరిగింది.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించి చిన్ననాటి మిత్రులను ఒక్కదగ్గరికి చేర్చిన ఆర్గనైజషన్ కమిటీని ముందుగా అభినందించారు. గోల్డెన్ జూబ్లీలో మిత్రులందరి కలయిక చూసి తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు. 50 సంవత్సరాల నాటి విద్యారంభం నుండి నేటివరకు వరకు సాగిన తమ స్నేహం ఒక విలువైన ఆస్తిగా భావిస్తున్నాట్లు తెలియజేసారు. తాము నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే మాణిక్ భవన్ పాఠశాల అనే జ్ఞాన మందిరం, గురువులే కారణం అన్నారు. మాణిక్ భవన్ పాఠశాల –తన విజయపథానికి తొలి అడుగు అని అన్నారు ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, బలమైన పునాది అవసరమని. అలాంటి పునాది తనకు మాణిక్ భవన్ పాఠశాల అని పేర్కొన్నారు. పాఠశాలలో నేర్చుకున్న విద్య, విలువలు, క్రమశిక్షణ %–% ఇవన్నీ తన జీవితాన్ని తీర్చిదిద్దిన మూలస్తంభాలుగా నిలిచాయన్నారు. నేడు తను ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదగగలగడం, అలాగే నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడిగా ప్రజల సేవలో ఉండగలగడం,తన గురువుల ఆశీర్వాదం, పాఠశాల ఇచ్చిన మార్గదర్శకత వల్లే సాధ్యమైంది తను గర్వాంగా తెలియజేసారు. తమ జీవితంలో ఎన్నో కష్ట సుఖాలను చూసాం అని ఆనాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నుండి ఈనాటి మోడీ గారి సంక్షేమ పాలన వరకు అన్నీ చూస్తూ వస్తున్నాం అన్నారు. తమకు ఉన్న అనుభవాన్ని జ్ఞానాన్ని చుట్టూ ఉన్న సమాజ శ్రేయస్సుకు ఎలా ఉపయోగించాలి అనేది ఈ వయసులో ముఖ్యమైన ఘట్టంగా పేర్కొన్నారు విద్య, వైద్య రంగాలలో సేవలందించడం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, గోసేవ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చేయాలన్నారు. ముఖ్యంగా తమ అనుభవంతో సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలని యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న వారిని అన్ని రంగాలలో రాణించేల ప్రోత్సహించలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, గౌతమ్,మోహన్ పాటోళ్ల, చిన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ఏడిఏ సరితకు పదవోన్నతి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాడిడిఏగా నియామకం



కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న బి సరిత కు పదవోన్నతి లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (డి డి ఏ )గా.జిల్లా ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఏపీసీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. సరిత కూసుమంచి డివిజన్లోవ్యవసాయ శాఖలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండటం. రైతుల పొలాల్లో తిరుగుతూ ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలు కువలు తెలియజేస్తూ. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు ఎనలేని కృషి చేశారు.గత వేసవిలో కాలవ చివరి భూములకు నీరు అందక ఇబ్బందులు పడుతుంటే నీరు అందించడంలో ఆమె కృషి ఎనలేనిది. ఎప్పటికప్పుడు కాలువలకు నీరు విడుదల చేయించే విషయంలో రైతులకు ఆమెఎంతగానో సహకరించారు. నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నీటిని కాలువ చివరి భూములకు అందే వరకు ఆమె కృషి చేశారు. ఆమె కృషిని రైతులు అభినందించారు.గత వేసవిలో డివిజన్ పరిధిలోని ధాన్యం కొనుగోలు విషయంలో ఆమె దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే ఆయా గ్రామాలలో ఉన్న కల్లాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి కాటా వేసే విషయంలో లారీలు సకాలంలో వచ్చి లోడింగ్ అన్లోడింగ్ చేసే విషయంలో ఆమె చొరవ చూపి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించారు. ఈ విషయంలో ఆమెని పలువురు రైతులు అభినందించారు.డివిజన్లో వివాదరహిత అధికారిక పేరు తెచ్చుకున్నారు.ఆమె బదిలీపై వెళ్లడం పట్ల కొన్ని గ్రామాల రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పదవోన్నతి పొందిన సరిత మాట్లాడుతూ కూసుమంచి డివిజన్లో నేను పని చేసినంత కాలం నాకు సహకరించిన వ్యవసాయ అధికారులకు. వ్యవసాయ విస్తీర్ణాధికారులకు. రైతులకు మీడియాకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# డబుల్ బెడ్రూమ్స్ల బాగోతాలు

## ఒక్కో రాముకు 50 వేల నుండీ లక్ష వాసుల్లా ?

### లోకాయుక్త మరియు హైడ్రా కు ఫిర్యాదు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జూలై 12 :- గత ప్రభుత్వ హయాంలో నిర్మింపబడిన డబల్ బెడ్రూమ్ లన్ని లక్కీ డ్రా పేరుతో ప్రజానీకం ముందు డ్రామా ఆడి తమ పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకున్నట్లు ఆరోపణలు అనేకంగా ఉన్నాయి. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కూడా చెర్యలు శూన్యం బాల్కొండలో మొదటి విడత కేటాయింపుల్లో జరిగిన డబుల్ బెడ్రూమ్స్ ఎంపికల్లో ఏ ఆధారం లేని,ఇల్లు లేని వారికి కాకుండ ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్థికంగా మరియు వ్యవసాయ భూములు ఉన్నవారికి,ఒకే వర్గానికి చెందిన కుటుంబాలు ఇల్లు ఉండి పైగా ఆర్థికంగా బాగున్న వారికే అత్యధిక సంఖ్యలో డబుల్ బెడ్రూంలో కేటాయించారని పైగా అమ్మ ,నాన్న రోడ్డు ప్రమాదంలో మరణించి(3) పిల్లలు అనాధ లై నేడు దుర్భర స్థితిలో అనాదలుగా జీవనాన్ని కొనసాగు తున్న వారికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వకుండా అన్యాయం చేశారని,పై అవకతవ కల పై పూర్తి స్థాయి విచారణ చెయ్యాలని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా కలెక్టర్ కు 25 నవెంబర్ 2024
మరియు 09-07-2025 రోజున అభ్యర్థించారు, ఈ విచారణ ఏమైందో తెలియడ%శీ% లేదని కౌన్సిల్ సామజిక సా%శీ%కృతిక విభాగం అధ్యక్షులు నర్సింగ్ రావు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.పైగా



కొందరు రెండవ విడుత డబుల్ బెడ్ రూమ్ కావాలంటే 50 వెలనుండి 1 లక్ష ఇస్తేనే డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తా మని అంటున్నట్లు కొందరు మా ప్రతినీదికి తెలిపారు. ఏది ఏమైనా మార్పు కోసం బి. ఆర్. ఎస్ ప్రభుత్వాన్ని కాదని ప్రజానీకం తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే మళ్ళీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వలో జరుగు తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. దీనితో కొందరివల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు.

**గుట్టలు ప్రభుత్వ భూములు మాయ%శీ**

%బాల్కొండ లో భూకబ్జా దారులు, మొరం దందా చేసే నాయకులు ఫఖీర్, ముక్కిడి, బోదెపల్లి గుట్టల్ని త్రవెస్తూ లెవెల్ అయినా భూముల్ని కబ్జాలు చేసి అమ్ముకుంటున్నారని డబల్ బెడ్ రూమ్స్ బాగోతాల గురించి హైదరాబాద్ లోని లోకాయుక్త లో శుక్రవారం రోజున "హైడ్రా" కమిషనర్ కు 11-07-2025 రోజున ఫిర్యాదు చేయడం జరిగిగిందని నర్సింగ్ రావు వివరించారు.

**ఇలా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు**

బాల్కొండ లో రెండవ విడత డబుల్ బెడ్ రూమ్స్ ఎంపికలో ఇల్లు లేని నిరుపేదలకు,తల్లి తండ్రి లేని అనాధ పిల్లల కుటుంబాల వారికి న్యాయం జరగా లంటే బాల్కొండ లోని ఆయా కుల సంఘాల పెద్దలతో సంప్రదించి కులాల వారీగా రెండు లేదా మూడు కుటుంబాలకు బెడ్ రూమ్స్ ఎంపిక చేయాలని బాల్కొండ వాస్తవ్యుడు నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా సాంకృతిక అధ్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు జిల్లా కలెక్టర్ కు, లోకాయుక్త, హైడ్రా కమిషనర్ కు 09-07-2925 మరియు 11-07-2025 న వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

**న్యాయ పోరాటానికి సిద్ధం**


బాల్కొండ లో రెండవ దఫగా ఇచ్చే డబుల్ బెడ్రూమ్ ఎంపికల్లో పార్టీ కార్యకర్తలకు వారి బంధువులకు కేటాయిస్తే మాత్రం ఎంపికైన కుటుంబాల పూర్తి సమాచారం,వారి కులము,ఇంటి నంబరు తో సహా పూర్తి చిరునామాతో సమాచార చట్టం కింద అడగడా నికి వెనుకాడ బోమని అలాగే న్యాయపరంగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూ న్యాయపోరా టానికి పూనుకుంటానని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా సాంకృతిక అధ్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు ముందు జాగ్రత్తగా విజ్ఞప్తి చేశారు.



## టీడీపీ నూతన మండల కమిటీ ఎన్నిక

యాదాద్రి జూలై 12 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో టిడిపి నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు భువనగిరి పార్లమెంటు కమిటీ కన్వీనర్ కుందారపు కృష్ణాచారి,అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజిరెడ్డి తెలిపారు.మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా గంగాపురం శ్రీనివాస్ గౌడ్.ఉపాధ్యక్షులుగా అనంతోజు విశ్వరూపాచారి, ప్రధాన కార్యదర్శిగా పబ్బు వెంకటేశం గౌడ్. కార్యనిర్వాహక కార్యదర్శులుగా వెలిమినేటి మల్లారెడ్డి.ఇంజమూరి నరసింహ.కార్యదర్శులుగా గుంటి నరేంద్రబాబు, కోశాధికారిగా బొడ్డు శంకర్ గౌడ్ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులను దింపుతామని అన్నారు తన ఎన్నికకు సహకరించిన జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మన్నె సంజీవరావు సురకంటి జంగారెడ్డి బైరు లక్ష్మయ్య మీసాల నరసింహ జడిగే శంకర్ యాదవ్ మీసాల మహేష్ సైదులు పాల్గొన్నారు

## అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్స చేసి ప్రాణాన్ని రక్షించిన వైద్యులు



గోదావరిఖని జూలై-12(విజన్ ఆంధ్ర) గోదావరిఖని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో శనివారం డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సుమలత (హెచ్ఓడి)డాక్టర్ లహరి, డాక్టర్ నయన ఆధ్వర్యంలో అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్స చేసి ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడారు. డాక్టర్ శ్రవణ్ తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో నివసిస్తున్న ఇనుముల ఉ ప్పలయ్యను అనే వ్యక్తి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని హాస్పిటల్ రాగా అతనికి పరీక్షలు నిర్వహించిన అనంతరం లుడ్విగ్స్ ఆంజిన, అరుదైన వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాధి ఉందని వెంటనే స్వస్థ చికిత్స చేసి దాదాపు అర లీటర్ చీమును తొలగించి వాయుమార్గ పేటెన్సీని సంరక్షించి శస్త్ర చికిత్స విజయవంతం చేశామని తెలిపారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దంతవైద్య విభాగం వైద్యులు, సిబ్బంది వేగంగా, నిర్ణయాత్మకంగా వ్యవహరించి రోగి ప్రాణాలను కాపాడారు.

## దొడ్డ నారాయణరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్

పాలకవీడు జూలై 12 విజన్ ఆంధ్ర ): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తెలియజేశారు దొడ్డ నారాయణరావు తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పాత్రను నిర్వహించారని అంతే కాకుండా పిఎసిఎస్ చైర్మన్గా చిలుకూరు మండల అధ్యక్షునిగా పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు అతని జీవించి ఉన్నంతకాలం అనేక ఒడిదుడుకులు వచ్చిన ఎర్రజెండాను విడకుండా తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వామ పక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఏకం చేసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు



# దేవాదుల నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

స్టేషన్ ఘన్ పూర్, జులై 12 (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్ పూర్ రిజర్వాయర్ నుండి దేవాదుల నీరును విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధికారులను కోరారు.
మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ రిజర్వాయర్ నుండి దేవాదుల నీరును కాలువలకు విడుదల చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని అధికారులను కోరారు. ఈ సీజన్ లో సరిగా వర్షాలు పడక రైతాంగం తీవ్ర ఇబ్బంది పడుతుందని దానికి తగ్గట్టుగా ఇప్పటివరకు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయకపోవడం నార్లు సరిగా పోయడం లేదని పోసిన నార్లు ఎండిపోయే పరిస్థితి ఉందని అన్నారు. వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉ




ందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తొడెంగల ఐలయ్య, చిలుముల్ల భాస్కర్, వంగపండ్ల సోమయ్య, పిట్టల శ్రీనివాస్, తొడెంగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి పాలభిషేకం

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

నర్సాపూర్ 12 జూలై (విజన్ఆంధ్ర)స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని అన్నారు. క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం,రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు



పెంచాలి"అన్న డిమాండ్ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి,అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బ్లాక్ అధ్యక్షులు మొల్లల్, హరిత, అశోక్, రాము, బీజ పవన్, మండల శంకర్, ప్రశాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరశురామ్,నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు %చీుఖ×% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ప్రవేశపెట్టినందుకు

# రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం

అచ్చంపేట జూలై 12( విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ అధిష్టానం ఏఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ సోనియా గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మంత్రివర్గం తీర్మానం మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ప్రవేశపెట్టినందుకు శనివారం బల్మూర్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ కులం 93 జాతులు ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ నాయకులు తీసుకొచ్చినటువంటి పోరాటం ద్వారా ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు రిజర్వేషన్ ద్వారా వచ్చేటటువంటి స్థానిక ఎన్నికల్లో బీసీలకు విముచితస్థానం అన్ని పదవులలో దక్కుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మోహన్



రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాదాద్రి జూలై 12 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండలంలోని అరూర్ 33/11%కెవి% సబ్ స్టేషన్ లో అదనపు 33%కెవి% ఫీడర్ ఏర్పాటు కోసం బే ఎక్స్ టెన్షన్ చేసే పని 13 వ తేదీ ఆదివారం సమయం మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అరూరు వెలువర్తి పులిగిల్ల సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు,అరూరు, జె ఆర్ పల్లి, ఏఆర్ పల్లి,నర్సాయ గూడెం, గురునాథ్పల్లి, పులిగిల్ల, గోలిగూడెం, లోతుకుంట,వెలువర్తి, కేర్చిపల్లి, ముద్దపురం, మచ్చ గిరి గుట్ట,విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు సహకరించగలరని వలిగొండ విద్యుత్ శాఖ ఏఈ.జె.నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

## పేదల ఆత్మబంధువు ఉత్తమ్
## మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్

పాలకవీడు జూలై 12 విజన్ ఆంధ్ర గిరిజనుల, పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్ అని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పలువురికి మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కు రూ 60 వేలు, బానోతు సైదా రూ 60 వేలు, మాలోతు సరోజ రూ 37 వేలు,బండావత్ రవి రూ 35 వేలు మంజూరి కాగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికే కాకుండా ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాండావత్ శివాజీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, మార్కెట్



డైరెక్టర్ బండావత్ శ్రీను , బాలాజీ, నాగయ్య, కిషన్, రమణ, విక్రం, వినోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం



రేగొండ జూలై 12 (విజన్ ఆంధ్ర) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన కుటుంబాలకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల అందరి సహకారంతో బాగిర్తిపేట లోని మున్నూరు కాపు కులానికి చెందిన తండ్రి కొడుకులు సూర లింగయ్య వారి కుమారుడు సుర రాజయ్య కేవలం ఒక వారం వ్యవధిలో చనిపోవడం జరిగింది, భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల అందరు సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 50 కేజీల బియ్యం మరియు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబ సభ్యులు కొటం రవి పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, గండు రమేష్ పటేల్,అనంతుల సంపత్ పటేల్, సంకటి రవి పటేల్, కోసరి రాజు పటేల్, చల్ల సతీష్ పటేల్ మరియు బాగిర్తిపేట గ్రామ మున్నూరు కాపు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అర్థరహిత ఆరోపణలు మానుకో పుట్ట మధు

ముత్తారం,జూలై 13(విజన్ ఆంధ్ర) ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మాట్లాడుతూ ఒక ప్రేమ జంట వ్యవహారానికి సంబంధించి పోలీసులు ఎంక్వయిరీ లో భాగంగా వెళ్లిన ఘటనలో బిఆర్ఎస్ నాయకులు పోలీసు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించి వాగ్వాదానికి దిగగా అట్టి వ్యక్తులను పోలీసు అధికారులు చట్టరీత్యా అరెస్టు చేయగా ఆ వ్యవహారాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుపై రుద్దడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో ఎందరో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ రాని కేసులు పెట్టి హింసించిన చరిత్ర కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధుది అని,ఎంతోమందిని క్రూరంగా హింసించి,భయభ్రాంతులకు గురిచేసి,సస్యశ్యామలంగా ఉన్న మంథని నియోజకవర్గంలో ఎన్నో హత్యలతో రక్తసిక్తం చేసిన నీ పాలనను మంథని ప్రజలు ఇంకా మరువలేదన్నారు. నీ అనుచరుడు బిఆర్ఎస్ కార్యకర్త పోలీసులతో ప్రవర్తించిన వీడియోలు మంథని ప్రజలందరూ చూసి



చీదర అయినా సిగ్గు లేకుండా కేవలం ఉనికి కోసమే మంత్రిపై,మంత్రి కుటుంబంపై అర్థరహిత ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,ముత్తారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మనియార్ పెళ్లి రోజు వేడుకలు



కారేపల్లి,జూలై 12(విజన్ ఆంధ్ర): స్థానిక వాణిజ్య వ్యాపార వేత్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ పెళ్లి రోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ ని తినిపించి మనియార్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ. .సౌమ్యుడు, నిరంతరం కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషిస్తున్న మనియార్ దంపతులు నిండు నూరేళ్ళు ప్రజా సేవలో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, రామ్మూర్తి నాయక్,ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ,మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్,టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను,మైనారిటీ నాయకులు హనీఫ్,షాది ఖానా చైర్మన్ మజీద్ పాషా,అదెర్ల రాములు,తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పంచ కుండాత్మక, చండి,పాశుపత, కుబేర, యాగమునకు ఆహ్వానించిన

## దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య అధ్యక్షులు చక్రవర్తి చార్యులు

గద్వాల జూలై 12(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా హరిత హోటల్ నందు దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య దళం జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో అర్చకులు శనివారం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్, ఉమ్మడి మహబూబ్ నగర్

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుసుమ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి హైదరాబాదులో కాచిగూడ తుల్జా భవన్ లో ఈనెల జరిగే యాగం 14 15 16 తారీకులలో మూడు రోజులు జరిగే ఈ పంచకుండాత్మక చండి కుబేర పాశుపతయాగమునకు రావాల్సిందిగా పత్రికలను అందించి. ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పెద్దలు వివిధ జిల్లాల కలెక్టర్లకు అన్ని జిల్లాల తాలూకల ఎమ్మెల్యేలకు ఎంపీలకు కూడా అందరికీ అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పలువురు నాయకులకు గద్వాల నియోజకవర్గం ఇన్చార్జ్ సరిత తిరుపతయ్య, గ్రంథాలయ చైర్మన్ నీలి శీనుకు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, షేక్షావలి ఆచారి కి ,మాస్టర్ మధు కుమార్, ఉత్తనూరు జయన్న లకు



ఇట్టి కార్యక్రమానికి హాజరై లోక కళ్యాణార్థం జరిగే ఈ యాగాన్ని జయప్రదం చేయాలని విన్నవించడ%శీ% జరిగింది. కార్యక్రమానికి వివిధ గ్రామాల అర్చకులు వివిధ మండలాల ఇన్చార్జి లు పాల్గొనడం జరిగింది.

## విక్కుర్తి రాజేశం భౌతిక కాయానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ జూలై 12 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లెలో అనారోగ్యంతో మరణించిన విక్కుర్తి రాజేశం భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె సదానందం, ఏనుగు తిరుపతి రెడ్డి, నల్ల సతీష్ రెడ్డి, విక్కుర్తి సాయి గౌడ్, మిట్టపల్లి అనిల్, నల్ల రవి, అయిత వెంకటేశం తదితరులు.



# అయిజ కొత్త బస్టాండ్ దగ్గర ఐమాక్స్ లైట్స్ ను ఏర్పాటు చేయాలి

## బిజెపి పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి



అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శనివారం కమిషనర్ సి.హెచ్.సైదులు కి అయిజ కొత్త బస్టాండ్ దగ్గర ఐమాక్స్ లైట్స్ ను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.

అనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీలో, కొత్త బస్ స్టాండ్, ప్రధాన కూడలిలో వెలుతురు లేక ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు.గత 4 సంవత్సరాల కిందట కారోనా సమయంలో, కొత్త బస్టాండ్ లో గల ఐమాక్స్ పోల్ నాణ్యత లోపంతో కిందపడటం జరిగింది. అదృష్టవశాత్తు ఎవరికి ఏమి కాలేదు. కానీ ఇప్పటివరకు ప్రధాన కూడలిలో వెలుతురు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజలు కట్టె పనులతో, కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరమైన చోట, కాంగ్రెస్ నాయకులకు అనుకూలమైన చోట అయిజ మున్సిపాలిటీలో కొత్తగా ఐమాక్స్ లైట్స్ లను వేయటం జరిగింది. కాని అత్యవసరం ఉన్న ప్రధాన కూడలిలో మాత్రం వేయలేదు.కావున తక్షణమే కొత్త బస్ స్టాండ్ ప్రధాన కూడలిలో ఐమాక్స్ లైట్స్ ను ఏర్పాటు చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మున్సిపాలిటీ కమిషనర్ ని అధికారులను ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు విరేష్ గౌడ్, మాధవాచారి, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ శాసనసభ్యులు పల్లాను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్



జనగామ జులై 12 (విజన్ఆంధ్ర ) జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మోహినాబాద్ ఫామ్ హౌస్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుస రమేష్ యాదవ్ పరామర్శించడం జరిగింది, పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కోలుకుంటానని ఆగస్టు 15న నియోజకవర్గంలో అడుగు పెడతానని జనగామ అభివృద్ధికి ఎప్పుడు తోడ్పడుతానని ఇప్పుడు నా ప్రజల బాగువులే నాకు ముఖ్యమని అన్నారు జులై 7న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండల కేంద్రంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ విజయవంతంగా చేశారని నేను ఆరోగ్యంగా ఉంటే టీజేయు మాకు ఆహ్వానం పంపించినందుకు అంత మంచి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల మధ్యలో గడిపే వాడనని జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టు సమస్యలే కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు, మీ జర్నలిస్టుల శ్రేయస్సుకు ఎప్పుడు నేను తోడ్పడుతూ నా సహాయ సహకారాలు అందిస్తా అన్నారు.

# గర్భిణీ స్త్రీ జీవితాలతో చెలగాటమాడుతున్న జోగులాంబ సెంట్రల్ ల్యాబ్

## చూసి చూడనట్లు వదిలేస్తున్న జిల్లా వైద్యాధికారులు

అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని జోగులాంబ సెంటర్ ల్యాబ్ వారు తప్పుడు రిపోర్టులు ఇస్తూ గర్భిణీ స్త్రీ జీవితాలతో చెలగాటము ఆడుతున్నారు. శుక్రవారం 11వ తేదీ గర్భిణీ స్త్రీని పెయిన్స్ రావడంతో ఆశ వర్కర్ సహాయంతో ఐజ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ విషయమే అక్కడ డాక్టర్లు ఉమ్మనీరు ఎలా ఉందో తెలుసుకోవడానికి స్కానింగ్ చేయాలని తెలుపగా గర్భిణీ స్త్రీతో కుటుంబ సభ్యులు జోగులాంబ సెంట్రల్ ల్యాబ్కి వెళ్లి స్కాన్ చేయించారు. అందులో రిపోర్టు 3.4 ఉమ్మనీరు ఉన్నట్లు ఇచ్చారు. ఇస్కాన్ ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ చూసి ఉమ్మనీరు చాలా తక్కువగా ఉంది డెలివరీ చేయడం కష్టం అంటూ జిల్లా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేశారు. గర్భిణీ స్త్రీని తీసుకొని కుటుంబ సభ్యులు ఆశ వర్కర్ తో కలిసి జిల్లా ప్రభుత్వ ఆస్పటల్ వెళ్లగా అక్కడ ఉన్నటువంటి ఓ డాక్టర్ స్కాన్ పరిశీలించి ఉమ్మనీరు తక్కువగా ఉంది సిజరిన్ చేయవలసి వస్తుందని అబ్జర్వేషన్లో పెట్టారు. అనంతరం డాక్టర్ ఉమ్మనీరు విషయమై అనుమానముగా ఉంది మరొకసారి మీరు వెళ్లి క్రాంతి డయాగ్నస్టిక్ సెంటర్లో స్కాన్ చేయాలంటూ తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు గర్భిణీ స్త్రీని తీసుకొని వెళ్లి స్కాన్ చేయించగా అక్కడ రిపోర్టులో 11.12 ఉమ్మనీరు ఉన్నట్లు రిపోర్టు వచ్చింది,ఆ రిపోర్టు చూసిన డాక్టర్ మీ ఐజాలో ఇలాగా ఎలా చేస్తారు. ఇలాంటి తప్పుడు రిపోర్టుల వల్ల సిజరిన్ చేయవలసి వచ్చే దని తెలిపారు.ఉమ్మనీరు తక్కువ గా ఉన్న సమయంలో సీజరిన్ ఆపరేషన్ లో ఏదైనా సమస్యలు తలెత్తితే ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని ఆశ వర్కర్ ను కుటుంబ సభ్యులను చివాట్లు పెట్టారు. జోగులాంబ సెంటర్ లాబ్ ఇప్పటికే అనేకసార్లు తప్పుడు రిపోర్టులు ఇస్తున్న తూతు మంత్రంగా పర్యవేక్షలు చేస్తూ సీజ్ చేస్తున్నామంటూనే మళ్లీ కొద్ది రోజులకు ఓపెన్ చేసుకునేలా పర్మిషన్లు ఇస్తున్నారు. ఏది ఏమైనా జోగులాంబ సెంట్రల్ ల్యాబ్ విషయ మై జిల్లా వైద్యాధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జోగులాంబ సెంట్రల్ ల్యాబ్ పై జిల్లా వైద్యాధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

# ఘనంగా వార కల్యాణము



స్టేషన్ ఘన్ పూర్, జూలై 12 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ స్వామి వారి వార కల్యాణము, హోమము వేదమంత్రో చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. శ్రవణా నక్షత్రము మాస, వార కళ్యాణములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్, వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజశేఖర్ ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.
హైదరాబాద్ వాస్తవ్యులు బోడ మహేశ్-వినీష, హనుమకొండ వాస్తవ్యులు ముసిని నరేందర్-లావణ్య లు అన్నప్రసాద వితరణ చేశారు.

# బీసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం



## ఆలూర్లో సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ముక్కెర విజయ్,

ఆర్మూర్ జూలై12:( విజన్ ఆంధ్ర ) : ఆలూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.
ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఆలూర్ మండలంలో 511 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని, వీటిలో 234 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి అయ్యిందని, 46 మందికి తొలి విడతగా రూ.1 లక్ష చొప్పున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై చర్యలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం జరగడం కాంగ్రెస్ ప్రభుత్వ వల్లే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమ పథకాలను సామాన్య ప్రజల వరకు చేరవేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగరాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డుల ప్రక్రియ కూడా న్యాయబద్ధంగా, పారదర్శకంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దీనికి సహకరిస్తున్న ఇంచార్జ్ వినయ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ దేగ పోశెట్టి, వైస్ మల్లారెడ్డి, నవనీత్, ఉదయ్,సంజీవ్, గంగారెడ్డి, శ్రీనివాస్, సాయి, శశి,వినోద్, భరత్, మహేష్, మాజీ సర్పంచ్ చిన్నయ్య, లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ డెలివరీ కావాలి

## ఎన్సీడీ జిల్లా సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్

అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా ఆస్పత్రిలో శనివారం పెద్దపోతులపాడు సబ్ సెంటర్ నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు గైనిక్ చెకప్పులకై వచ్చినవారికి ఎంసిపి రికార్డులు చూసి గర్భిణీలకు మోటివేషన్ చేయడం జరిగింది. గర్భిణీ స్త్రీ నమోదు అయినప్పుడు నుండి హిమోగ్లోబిన్ పర్సంటేజ్ లో అధికంగా ఉండేటట్లు చూడాలని, చూసుకోవాలని సూచించారు.ఆకుకూరలు, పండ్లు, వేరు శనిగలు, బెల్లం, వంటి ఆహార పదార్థాలు ఇ ఇచ్చినచో అధికంగా 10 నుండి 14 గ్రాముల ఎచ్ బి. రావడానికి అవకాశాలుంటాయని, తద్వారా సాధారణ డెలివరీలు అవుతాయని గర్భిణీలకు ఆశ కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, పిహెచ్సిలో, సాధారణ కాన్పులకు ప్రాముఖ్యత ఇస్తారని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపోతులపాడు గర్భిణీ స్త్రీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టిఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'రంగారావు'



స్టేషన్ ఘన్ పూర్, జూలై 12 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మునిసిపాలిటీ పరిధి శివునిపల్లికి చెందిన పార్శీ రంగారావు ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ అడ్వకేసీ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు జంగ్లీ ప్రశాంత్ శనివారం నియమాక పత్రాన్ని అందించారు. రంగారావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండి సమాజ సేవలో భాగంగా ముందుండి నడుపుతా అని అన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులకి రంగారావు తెలిపారు.

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ కుసుమ కుమార్

### ఏ ఐ సి సి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్






అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర) : శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను ఉమ్మడి మహబూబ్ నగర్ జిలా ఇన్చార్జి కుసుమ కుమార్, ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ దర్శించుకున్నారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ పూజారులు వారిరువురికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జోగులాంబ అమ్మవారి ఆలయంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం కార్యక్రమంలో భాగంగా గద్వాల్ జిల్లాకు విచ్చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి కుసుమకుమార్ కి ఎర్రవెల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు జోగులాంబ గద్వాల జిల్లాలోని హరిత టూరిజం గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన గద్వాల్ జిల్లా లోని మండల అధ్యక్షులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

### సి .యం. రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన

## మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్

అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర) : జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఏఐసీసీ కార్యదర్శి,ఛత్తీస్ ఘడ్, ఉమ్మడి నల్గొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్. ఏ. సంపత్ కుమార్ గారి చొరవతో అలంపూర్ వ్యవసాయ యార్డు చైర్మన్ దొడ్డప్ప, అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్(న్యాయవాది) శుక్రవారం అయిజ పట్టణానికి చెందిన అరువంటి రమేష్ బాబు కుటుంబసభ్యులకు 60,000/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమరావు పేరిట స్మారక ట్రస్ట్

### -ఢిల్లీ సంతాప సభలో నిర్ణయం

న్యూఢిల్లీ/ హైదరాబాద్ :విజన్ ఆంధ్ర.జులై 12: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు దివంగత కె.విక్రమరావు పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్ లో దివంగత విక్రమరావు సంతాపసభ నిర్వహించారు. ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో విక్రమ రావు స్మారక ట్రస్ట్ ఏర్పాటు ప్రకటన చేశారు.అదేవిధంగా విక్రమరావు జీవిత విశేషాలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలతో కూడిన చిత్రాలు,విశిష్టతలతో కూడిన చరిత్ర పుస్తకాన్ని ముద్రించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన గోపాల్ మిశ్రా ప్రసంగిస్తూ... పాత్రికేయ ప్రియతమ నాయకుడు విక్రమ్ రావు మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ, భారతీయ జర్నలిజం నిజాయితీ గల సంప్రదాయాలను కాపాడుకోవడానికి పాత్రికేయులు విక్రమ్ రావు మార్గదర్శకత్వాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత మీడియా దృశ్యం మన ముందున్న ఒక విచిత్రమైన పరిస్థితిని ప్రతిబింబిస్తుందని, భారతీయ వార్తాపత్రికల విశ్వసనీయత, బహుశా తన 40 సంవత్సరాలకు పైగా జర్నలిజంలో అత్యల్ప స్థాయిలో ఉందన్నారు. ఈ కంటెంట్ కనుమరుగై, గొప్ప విజయాల గురించి కల్పిత వార్తలతో భర్తీ చేయబడిందన్నారు. పాకిస్తాన్‌లోని విలువల్లేని వార్తా సంస్థలతో అబద్ధాలను వ్యాప్తి చేయడంలో ప్రైవేట్ ఎలక్ట్రానిక్ ఛానెల్ లు పోటీ పడుతున్నాయని, పాకిస్తాన్‌లో మీడియా యూనిఫాం కింద ఉందని, భారతదేశంలో అలా





లేరని, మన మీడియా యజమానుల్లో ఎక్కువ శాతం స్వార్థపరులున్నారని అన్నారు. ఈ సంతాప సభలో ఐఎఫ్ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి.పరమేశ్వర రావు, కార్యదర్శులు పులిపలుపుల ఆనందం, శాంత కుమారి, విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్,బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, బి.రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కంతేటి రమాదేవి, మహ్మద్ రఫీ,వర్కింగ్ కమిటీ సభ్యులు హసీబ్ సిద్దిఖీ(యూపీ), బెనుధర్ పాండ,ఇందుకాంత్ దీక్షిత్ తదితరులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు పాల్గొని దివంగత విక్రమ రావుకు నివాళులర్పించారు.

# ఆర్మూర్ ఆర్టిసి డిపో కు రెండువైపుల వాక్ వే గేట్లను నిర్మించాలి

### ఆర్టీసీ,డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన.యామాద్రి భాస్కర్



ఆర్మూర్ జులై12:( విజన్ ఆంధ్ర ) : ఆర్మూర్ ఆర్ టి సి బస్సు డిపోకు కొత్తగా నిర్మిస్తున్న ప్రహరి గోడకు రెండు వైపుల వెళ్లడానికి వాక్ వే గేట్లు పెడితే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారని యామాద్రి భాస్కర్ అన్నారు ఆయన ఆర్టీసీ డిపో డీఎం తో మాట్లాడుతూ, ఆర్మూర్ బస్ డిపోకు ఉత్తరం భాగంలో ప్రహరి గోడను నిర్మించి పూర్తిగా మూసి వేస్తే ఈ మార్గముగా వెళ్లే వారికి చాలా ఇబ్బంది కలుగుతుంది ఆయన అన్నారు కాని ఈ రోడ్డును ఆనుకొని హౌసింగ్ బోర్డు, మహాలక్ష్మి కాలోని, విద్యానగర్ ఆర్మూర్ పెర్కిట్ రోడ్డు గణేష్ నగర్ కాలనీ చాలా స్కూల్స్, కాలేజెస్ మరియు హాస్పిటల్ ఉన్నాయి. మీరు ప్రహరి గోడను మొత్తం మార్గం లేకుండా నిర్మిస్తే బస్టాండుకు వెళ్లాలంటే ప్రజలకు, విద్యార్థులకు మరియు మహిళలకు ఇబ్బందిగా ఉంటుంది ప్రజల, విద్యార్థుల సౌకర్యార్థం ప్రహరి గోడకు రెండు వైపుల అనగా మొదట చివరన రెండు వాల్ వే గేట్స్ నిర్మించి, ప్రజలకు, విద్యార్థులకు స్త్రీలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని డిపో డీఎం ను యామాద్రి భాస్కర్ కోరడం జరిగింది .

## ఓపెన్ జిమ్ శరీర ఆరోగ్యానికి మానసిక పునరుత్తేజానికి అవసరం :

### ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి..



ఎల్బీనగర్: విజన్ ఆంధ్ర.జూలై 12.నాగోల్ డివిజన్ పరిధి సౌత్ ఎండ్ పార్క్ కాలనీ లో జిహెచ్ఎంసి నిధులతో నూతనంగా నెలకొల్పిన ఓపెన్ జిమ్ ను ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ లు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడూ చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరమని,ప్రతిరోజూ క్రమం తప్పకుండా కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి,కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష జప యజ్ఞం

### - హాజరైన కర్ణాటక మంత్రి,

### - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే

జహీరాబాద్ జులై 12 (విజన్ఆంధ్ర) : ప్రకృతికి ప్రశాంతతకు నిలయమైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న లక్ష జప యజ్ఞము, శివపార్వతుల కళ్యాణం, కార్యక్రమానికి కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ముఖ్యఅతిథిగా హాజరు పూజలు నిర్వహించారు. వారికి ముందుగా అర్చకులు, ట్రస్టు సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా పలికారు. జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, దత్త యజ్ఞం పూర్ణవతి, లక్ష జప యజ్ఞంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# ఇల్లందు టూ మాణిక్యారం బస్సు సౌకర్యం

- ప్రారంబించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- ప్రయాణికులతో కలిసి బస్సు ప్రయాణం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 12 (విజన్ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో
మారుమూల ప్రాంత మైన బోయితండా గ్రామపంచాయితి(సర్వేతండా గ్రామం) కి ఆర్టీసీ బస్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఇల్లందు నుండి సర్వే తండాకు బస్ ను ప్రారంభించిన ఆయన ప్రయాణికులతో కలిసి సర్వేతండా వరకు బస్సు ప్రయాణం చేసారు. అనంతరం సర్వేతండా గ్రామంలో జరిగిన ప్రారంబోత్సవ సభలో ముఖ్య అతిధి గా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని అవకాశం ఉన్న మేరకు సౌకర్యాలు అందించడానికి ముందుంటుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకే పెద్ద పీఠ వుంటుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను భారీ మెజార్టీతో గెలిపించి ఇల్లందు సత్తా చాటాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో
ఇల్లందుమార్కెట్ చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు ఆర్టీసి అధికారులు,ఇల్లందు మండలం మాజీ ఎంపిపి,వైస్ ఎంపిపిచీమలనాగరత్నంజానీ,మండలరాము,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,డిసిసిబి డైరెక్టర్ జనగం కొటేశ్వరావు,టౌన్ నాయకులు మాడుగుల సాంబమూర్తి,బోళ్ళసూర్యం,చిల్లాశ్రినివాసరావు,జాఫర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, నాయకులు కిన్నెరనర్సయ్య,మాజీ ఎంపిటిసి క్రిష్ణ ప్రసాద్,చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను,తాటి భిక్షం,దండుగుల శివ,బండి ఆనంద్,బానోత్ శారద,పాయం స్వాతి,కల్తీ పద్మ,మంకిడి క్రిష్ణ,సంపత్,పొడుగు సంపత్,బానోత్ భాను చందర్,బానోత్ రమేష్,బానోత్ జగదీష్,గంగావత్ పిక్లా,గంగావత్ పట్టి తదితరులు పాల్గోన్నారు.....



## 16 లక్షల ఆర్థిక భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు ఐపీఎస్

గద్వాల జూలై 12(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లా కే.టి.దొడ్డి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన మహిళా కానిస్టేబుల్ సిహెచ్. శ్రావణి (%బౌజ%-230), 2024 సెప్టెంబర్ 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా నిధుల కింద రూ.16 లక్షల చెక్‌ను అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ బాధితురాలి కుటుంబ స్థితిగతులను తెలుసుకొని మాట్లాడుతూ తమ కుటుంబానికి పోలీస్ శాఖ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బాధితురాలి తల్లి ఇందిరమ్మ, తండ్రి ఈశ్వరయ్య, ఎ.ఓ సతీష్, నాగమణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# దేవాలయాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేష్



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ నిర్లక్ష్యాలతోనే దేవాలయాలు మూతబడుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్ అన్నారు. శనివారం నిడిగొండ గ్రామంలోని చారిత్రాత్మకమైన త్రికుతా లయాన్ని ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కొన్ని వందల ఏళ్ల చరిత్ర కలిగిన త్రికూట ఆలయం శిథిలావస్థకు చేరుకున్నదని, గతంలో ఈ ఆలయం పునః నిర్మాణానికి నిధులు మంజూరు అయినా, నామ మాత్రంగా పనులు చేసి వదిలేశారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ఆలయాన్ని పునః నిర్మించి దేవాదాయ శాఖ ఆధినంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు,ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్,మండల ఉపాధ్యక్షులు దైతల రంజిత్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చెవ్వ రాజు,యామంకి కొమురెల్లి, మల్కాపురం శ్రీకాంత్, మహేందర్ జీ,రవి, యామంకి కమలాకర్, వీరోజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ ఇసుక దందా



నిర్మల్, జులై 12. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లాలో అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతోంది. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం చామన్ పల్లి శివారంలోని వాగులో యంత్రాల సహాయంతో ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ఆర్ ఐ గారిని వివరణ కోరగా ఇదివరకు సమాచారం వచ్చినపుడే వార్ణింగ్ ఇచ్చామని మరోసారి యంత్రాల సహాయంతో ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేసారు

# రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు... తెల్లారే పరార్ అవుతాడు

షాద్ నగర్/ హైదరాబాద్ : ( విజన్ ఆంధ్ర) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అవుతాడు..” అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క కూడా మాట మీద నిలబడబోరని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియాగాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులను ఎగవేసిందని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామనే పేరు చెప్పి ఉన్న బస్సుల సంఖ్య



తగ్గించారని, ఉచిత బస్సు ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క కాకునూరు గ్రామ మహిళలకే ఈ 18 నెలల్లో రూ 5 కోట్లు బాకీ పడ్డారని, మన ఇంటి అడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు అందరూ ఉద్యమించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద రూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ జపం చేసుడు తప్ప రేవంత్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు

**సోనియాగాంధీ మీరిచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**షాద్ నగర్ లో సోనియా గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం**

పూర్తి చేయకుండా పక్కనబెట్టారని ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలను అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని, రూ.2 లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ఆ పైసలు ఏం చేశారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం చేయకున్నా పర్వాలేదని, కానీ కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా కేసీఆర్ పెట్టిన గురుకులాను దారుణంగా, అన్యాయం గా మార్చేశారని, గురుకులాల్లో బిడ్డలు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు సీమల రమేశ్, రూప్ సింగ్, ఆలకుంట హరి, కొట్టాల యాదగిరి, శివారెడ్డి, ముస్తఫా, బాలాజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుతో కొనలేనివి మనసులో జనించేవి

డబ్బుతో కొనలేనివి
మనసులో జనించేవి

మనిషికి కలిగే సంతోషం
పని వల్ల వచ్చే సంతృప్తి
మనిషి మర్యాదపూర్వక
ప్రవర్తన
మంచికి చోటు
మానవీయతకుజి
బాటజి
ప్రేమజి
అభిమామాలతో
ఇతరుల హృదయాలను
గెలవాలిజి
మానవీయ విలువలు
సామాజిక విలువలు
కుటుంబ విలువలు

వ్యక్తిత్వం విశ్వసనీయత
అవగాహన ఆత్మీయత
అనురాగం అభిమానం
ఆర్ధత అణుకువ
బంధాలు అనుబంధాలు

ప్రేమ కరుణ సమత
మమత సహనం
సహకారం సాహసం
ధైర్యం ఆత్మవిశ్వాసం
పట్టుదల మంచితనం
ప్రగతి శీలత

నిస్వార్థ నిజాయితీ
ఆత్మగౌరవం
ఇంగిత జ్ఞానం సృజన
వాస్తవీకరణ స్పందన

సంకల్పం సహనం
హుందాతనం సమన్వయం
పరోపకారం వ్యక్తి నిబద్ధత

క్రమశిక్షణ సహానుభూతి

సమత దృక్పథం
వీటిని మనిషి సొంతం
చేసుకోవాలిజి

మనిషి మనసే విలువలకు
పుట్టినిల్లు కుటుంబాలే వీటికి
ఆలంబణ కావాలి

మానవ జన్మకు ఈ లక్షణాలు
భూషణౌతే మానవ జన్మ
ధన్యమౌతదిజి

మనసుతో మసులుకో
మానవీయతకుజి
చిరునామాగా మిగిలిపో

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్ జస్టిస్
కుమారయ్య లా కాలేజీ
కరీంనగర్
(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్
జస్టిస్ కుమారయ్య)
హైదరాబాద్జి
9440245771



# జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రి కి 20000 జరిమానా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 11,( విజన్ ఆంధ్ర) : ఇటీవల జిల్లా కలెక్టర్ నిర్వహించిన ఆకస్మిక తనిఖీ సందర్భంగా,లి అదిలాబాద్ పట్టణంలోఒక ప్రైవేట్ ఆసుపత్రి మరియు దానికి అనుబంధంగా ఉన్న మెడికల్ షాప్లో పలు లోపాలు గుర్తించడం జరిగింది ఈ సందర్శనలో ఆసుపత్రి నిర్వహణలో క్రింద పేర్కొన్న ముఖ్యమైన లోపాలు గుర్తించబడ్డాయి:

ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్డియాలజీ వైద్యుని వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నమోదు చేయలేదు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ( పి సి పి ఎన్ డి టి చట్టం. ) ప్రకారం, అవసరమైన హెచ్చరిక బోర్డులు ఆసుపత్రిలో ప్రదర్శించలేదు. ఆసుపత్రిలో వాహనాల పార్కింగ్ సదుపాయం లేదు. ఇవన్నీ సీరియస్ అనుమతుల లోపాలుగా పరిగణించబడుతున్నవి. సంబంధిత యాజమాన్యం వీటిని తక్షణమే సరిదిద్దాలని సూచించబడింది. ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న ఔషధ దుకాణం లో షెడ్యూల్– ఔషధాల అమ్మకానికి అవసరమైన లైసెన్సు తీసుకోకపోవడం వంటి లోపాలు గుర్తించబడ్డాయి. తనిఖీ సమయంలో మెడికల్ షాప్ వద్ద ఫార్మసిస్ట్ హాజరు లేకపోవడం, %౧%1 రిజిస్టర్ నిర్వహించకపోవడం, అలాగే ఔషధ విక్రయాలకు సంబంధించిన బిల్స్/ రసీదులు చూపించకపోవడం వంటి నిర్వహణ లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో: – ఆసుపత్రి నిర్వహణలో లోపం ఉండటాన్ని పరిగణనలోకి తీసుకొని, జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్ ఆసుపత్రి యాజమాన్యానికి ?20,000 అపరాధ రుసుము విధించారు. – మెడికల్ షాప్లో లైసెన్సింగ్ లోపాల కారణంగా, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి శ్రీలత లైసెన్సును ఐదు రోజులపాటు సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులకు సూచన: – వారి వద్ద పని చేస్తున్న వైద్యులు మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి సేవలందించే వైద్యుల విద్యా అర్హతలు, సమ్మతి పత్రాలు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలి. ఆసుపత్రి నిర్వహణ లి పి సి పి ఎన్ డి టి .చట్టం మరియు హాస్పిటల్ ఎస్టాబ్లిష్మెంట్ నియమావళిలి ప్రకారం ఉండాలి. లేనిచో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# దేశానికి దిశా నిర్దేశం చేయనున్న తెలంగాణ

**బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు**
**బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా సంబరాలు**


బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి బీసీలకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని తీసుకున్న నిర్ణయానిన్ని హర్షిస్తూ ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపవాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారులి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల హామీ ప్రకారం దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు జనాభా ధమాషా ప్రకారం ఎవరు ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడంచారిత్రాత్మక నిర్ణయం అని, ఇది దేశని రాజకీయాలకు దిశా నిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు

బిజెపి బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలలో కూడా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని, చట్టసభల్లో బీసీ స్థానాలు పెంచే విధంగా దోహదపడాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, యల్ల ఇంద్రారెడ్డి, సుద్దుల అరుణ్ రెడ్డి, చెట్లపల్లి అనిల్, కసిరే పోతన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్రాహార, షేక్ షాకీర్, దయాకర్, భోజన్న, రాజశేఖర్, హసిబ్, మహమ్మద్ అబుద్, రహీముద్దీన్ , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు



# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఏ.పి. హై కోర్ట్ జడ్జి వేంకట జ్యోతిర్మయి ప్రతాప



అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర) : శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను ఏ.పి. హై కోర్ట్ జడ్జి వేంకట జ్యోతిర్మయి ( ప ్ త ా ప ్ దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారికి పూర్ణ కుంభంతొ స్వగతం పలికి అమ్మ వారిని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారని ఆలయాల కార్యనిర్వహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలియజేశారు. %రి

# పుస్తకాలు చదవండి అగ్రగణ్యులు కండి విద్యార్థులకు సూచించిన... జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) మౌనం ఎరుపు పుస్తకంతో పాటు ఇటీవల విద్యార్థులు పుస్తకాలు చదవటం అలవరుచుకోవాలని, భవిష్యరంలో పుస్తక పఠనమే విద్యార్థులను అగ్ర అగ్రగన్యూలుగా నిలుపుతుందని జిల్లా కలెక్టర్ రాజరి షా పిలుపు నిచ్చారు. భోరజ్ మండలం పిప్పర్ వాడ్ గ్రామంతో ఆదివారం జరిగిన కధారచయిత బి. మురళీధర్ రాసిన "మౌనం ఎరుపు" పుస్తకావిష్కరణ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'హిందీలోకి అనువాదమైన ' మోర్పభిపేడ్ ' పుస్తకాన్ని స్థానన అభ్యుదయ పాఠశాల యాజమాన్య సభ్యులు రాధాకృష్ణ, వెంకటరమణలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.... విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించాలని సూచించారు. నేటి ఆధునిక ప్రపంచంలో డిజిటిలైజేషన్ ద్వారా ఎన్నీ రకాల సాత్యం, రచనలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, భౌతికంగా ఒక పుస్తకాన్ని చేతిలోకి తీసుకుని చదిదినప్పుడు కలిగే అనుభూతి అనిర్వచనీయమై అన్నరు. జిల్లా సంస్కృతి, భౌగోళిక విశిష్టతలను ప్రతిచించించే సాక్షితున్న ప్రతి ఒక్కరు చదవాలని, ఏచ్చారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు పి ఎం శ్రీ పాఠశాలలో ప్రత్యేక గ్రంధలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా రచయితల రచనలను కూడా అందులో అందుబాటులో ఉంచేందుకో చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రముఖ నవలా రచయిత వసంతరావు దేశ్ పాండే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమలో పుస్తక రచయిత మురళీధర్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధు సూదన్ రావు, అభ్యుదయ పాఠశాల యాజమాన్య సభ్యుడు సర్పన్ వెంకట్ రెడ్డి, జిల్లా రచయితలు ఎస్. రాజవర్ధన్, ముస్నె ఏలియా, చిందం ఆశన్న, చరణ్ దాస్, టి.ఎన్.జి. జల సంఘం అధ్యక్షుడు అకేక్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తితిదే తోడ్పాటునివ్వాలి

## -టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడుకు అఖిల భారత పురాతన ఆలయాల పునరుద్ధరణ ట్రస్ట్ వినతి



హైదరాబాద్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : దేశ వ్యాప్తంగా చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యమున్న పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తితిదే తోడ్పాటును అందించాలని అఖిల భారత పురాతన ఆలయాల పునరుద్ధరణ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ట్రస్ట్ ఛైర్మన్ ఆర్కే జైన్, ట్రస్టీలు జస్మత్ పటేల్, రితీష్ జాగిర్దార్, ఉమేష్ శర్మ, వెంకటేష్ గుప్త తదితరులు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. భారతదేశం, విదేశాలలో జరుగుతున్న ఆలయ పునరుద్ధరణ పనుల గురించి ఈ సందర్భంగా వారు నాయుడుకు వివరించారు. అలాగే శ్రీ రామచంద్ర ఆశ్రమం కన్హా(గ్రామం) శంషాబాద్ అధ్యక్షుడు కమలేష్జీ పటేల్ శ్రీలంకలో జరుగుతున్న 2 దేవాలయాల పునరుద్ధరణ, మోహినాబాద్ లోని శ్రీ బాలాజీ ఆలయ పునర్నిర్మాణం గురించి సమాచారం అందించారు. వివరణాత్మక సమాచారం విన్న తర్వాత బి.ఆర్.నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ టిటిడి తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# భారీ బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు

**రౌడీ షీటర్ రోహిత్ షిండే, మహారాష్ట్ర యావత్ మాల్ కానిస్టేబుల్ నీడలో వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ పాల్పడుతున్న ముఠా.**

**11 మందిపై కేసు నమోదు, నలుగురి అరెస్ట్, కీలక నిందితులు పరారీ, వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు.**

**నెల నెల లక్షల్లో వసూలు, వాహన యజమానులను డబ్బు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరిస్తున్న ముఠా.**

**భారీ కుంభకోణం బట్టబయలు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం.**

**మహారాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ సందీప్ కీలకంగా వ్యవహరిస్తూ ముఠా నాయకత్వం వహిస్తున్న వ్యక్తి.**

**బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలి.**

**వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) అరెస్టు చేసిన నిందితుల వివరాలు 1) చేతన్ సింగ్, నేరడిగొండ. 2) జంగిలి అన్వేష్, నేరడిగొండ. 3) మసీద్ ఆనంద్, ఇచ్చోడా. 4) మహమ్మద్ మజార్, ఆదిలాబాద్. వివరాలలోకి వెళితే.... తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాల గుండా కొనసాగే జాతీయ రహదారి 44 గుండా ప్రయాణించే అక్రమంగా తరలించే పశువుల వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడుతూ లక్షల వసూలు చేస్తున్న భారీ కుంభకోణాన్ని జిల్లా పోలీసులు బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను తెలియజేస్తూ, నేరెడిగుండ పట్టణం నందు 11 మందిపై కేసు నమోదు చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. వీరు ప్రధానంగా పశువుల అక్రమ రవాణాను ఆదిలాబాద్ గుండా రాష్ట్రాల మీదుగా తరలించేందుకు ముఠాగా ఏర్పడి వాహనాలను తనిఖీ చేస్తూ వాహన యజమానులు డ్రైవర్ల వద్ద బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేయడం, లేనియెడల వారిపై దాడులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఉన్నారని తెలిపారు. అక్రమ దందాను ముఠా సభ్యులు వ్యాపారంగా నిర్వహిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ముఖ్యంగా ఈ ముఠా సభ్యులలో మహారాష్ట్ర యావత్ మాల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన రోహిత్ షిండే అనే రౌడీషీటర్ జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై బెదిరింపులకు పాల్పడడం మరియు ఇదివరకే కుమ్మక్కైన అక్రమ రవాణా వారిని అడ్డుకోకుండా మామూళ్లను వసూలు చేస్తూ ఉన్న విషయాన్ని తెలియజేశారు. వీరికి సహకరించినటువంటి నలుగురు ముఠా సభ్యులను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు. ముఠా సభ్యుల వివరాలు నేరేడుగొండ కు సంబంధించిన చేతన్ కుమార్, అన్వేష్, పట్టణంలోని మజార్, ఆనంద్ మొత్తం 11 మంది పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా దందాలకు పాల్పడి బెదిరింపులకు పాల్పడిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని వారికి తగిన న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ బండారి రాజు, నేరేడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడుపాలేరునియోజకవర్గంలోపర్యటించనున్న మాజీ శాసన సభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి



నేలకొండపల్లి జూలై 12 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఆదివారంపాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి ఉదయం9.30 లకు ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెం గ్రామంలోని పలు కుటుంబలను ఖమ్మం లో పరామర్శిస్తారు. ఉదయం10.00 లకు ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేటగ్రామంలో పరామర్శ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం10.30 ని.లకు ఖమ్మం రూరల్ మండలం, జలగం నగర్ గ్రామంలో పరామర్శ కార్యక్రమం లో పాల్గొంటారు.ఉదయం11.00 లకు ఖమ్మం రూరల్ మండలం, మంగళగూడెంగ్రామంలో జరుగు వివావేడుకకుహాజరవుతారు. ఉదయం11.20 ని.లకు ఖమ్మం రూరల్ మండలం, మంగళగూడెం గ్రామంలో పరామర్శ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం12.00 లకు నేలకొండపల్లి మండలం, ఆరెగూడెం గ్రామంలో పరామర్శ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం గం.12:20 ని.లకు నేలకొండపల్లి మండలం, సదాశివపురంలో నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. మధ్యాహ్నం గం.12:50 గం.లకు కూసుమంచి మండలం, జెక్కేపల్లిలో జరుగు నూతన పట్టు వస్త్రాల అలంకరణ వేడుకకు హాజరవుతారు. మధ్యాహ్నం గం.01.00 లకు కూసుమంచిలో యోగానంద ఫంక్షన్ హాల్లో జరుగు నూతన పట్టు వస్త్రాల అలంకరణ వేడుకకు హాజరవుతారు.మధ్యాహ్నం గం.01.20 ని. లకు కూసుమంచి మండలం, కిష్టాపురం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారని నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్నం బ్రహ్మయ్య తెలిపారు. ఈ పర్యటన కార్యక్రమాలలో ఆయా మండలాల నాయకులతో పాటు గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరై ఉపేందర్ రెడ్డి పర్యటన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# కెనాల్ పనులను వేగవంతం చేయాలి

## -జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు



జనగామ ప్రతినిధి, విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్ నుండి నావాబుపేట వెళ్లే ప్రధాన కాలువ పనులను కంచనపల్లి వద్ద జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శనివారం సందర్శించి మాట్లాడారు. కెనాల్ కట్ట, బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే గబ్బెట,కోడూరు కాలువలో తుంగను తక్షణమే తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్ల రవి,రంగోజు ఈశ్వరయ్య,లోనే శ్రవణ్ కుమార్, రవీందర్, పరిష సిద్దేష్,కొలిపాక మల్లేష్, వల్లాల పురుషోత్తం,కిషన్, వంగ రవి,జార్జి,యాట కొమురయ్య,సందీప్, ప్రకాష్,జానీ తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు

## - హస్తేపూర్ సెక్రటరీ హరిచంద్ర నాయక్



చేవెళ్ల,జులై 12 (విజన్ ఆంధ్ర): గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హస్తేపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర నాయక్ అన్నారు. శనివారం గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా పంచాయతీ సిబ్బందితో గ్రామ పరిసరాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలను, వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి పంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని, వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి వెంట పంచాయతీ సిబ్బంది, వన సంరక్షకుడు ఉన్నారు.

# షాప్ డోర్ పగలగొట్టి 20 కాటన్ల సిగరెట్ కాటన్ల చోరీ

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ ఐ శ్రీనివాసరావు







అలంపూర్ జూలై 12(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని మేడికొండ రోడ్డులో గల జయలక్ష్మి ఏజెన్సీ నందు శుక్రవారం అర్థ రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు షాపు నందు గల డోర్ ని పగలగొట్టి షాప్ లో గల 20 కాటన్ల సిగరెట్ బాక్సులు ఎత్తుకెళ్లారు. వాటి విలువ అందాజ12 లక్షల వరకు ఉండును. ఇట్టి ఘటనపై షాపు యజమాని వినయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ జెడ్పిటీసీకి పరామర్శ

ముధోల్:12జూలై( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన ముధోల్ మాజీ జడ్పిటీసీ లక్ష్మి నర్సాగౌ డ్ ను శనివారం మండలంలోని తరోడ గ్రామంలో తన నివాసం లో ఎమ్మెల్యే రామారావు పటే ల్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్లు పరామర్శించారు. ఇటీవలే హైదరాబాద్ పట్టణంలో గుండె సంబంధిత చికిత్స చేసుకోవడం తో ఎమ్మెల్యే, ఎంపీ ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నాయకులు తదితరులున్నారు

# కష్టకాలంలో తోడు – గుండూరులో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవా హస్తం

**. . . . మహాజన సోషలిస్ట్ పార్టీ (ఏంఎస్పీ) జిల్లా అధ్యక్షుడు సరికేల పోశెట్టి**



కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) జూలై 12 సేవే మనిషిని గొప్పవాడిని చేస్తుంది%ా% ఈ వాక్యాన్ని మరోసారి సాక్షాత్కరించిన ఘటన గుండూరు గ్రామంలో చోటు చేసుకుంది. అనారోగ్యంతో మృతి చెందిన శివయ్య కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ, మనుషుల మానవత్వాన్ని మరోసారి గుర్తు చేశారు.

శివయ్య మృతితో విషాదంలో మునిగిన కుటుంబాన్ని ఓదార్చేందుకు ముందుకు వచ్చిన ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్, సమాచారం అందిన వెంటనే స్పందిస్తూ తన సహాయాన్ని అందజేశారు. మానవతా విలువలకు నిలువెత్తిన నిదర్శనంగా ఈ చర్య స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు, మాజీ ఉపసర్పంచ్ బన్నే లక్ష్మయ్య, పోతరపల్లి కృష్ణయ్య, మెంట బీరప్ప, తుప్పల రాములు, మెంట వెంకటయ్య, మల్లేష్, శ్రీనివాసులు, నాగేంద్రం, పరుషరాములు, బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆదర్శంగా నిలుస్తున్నాయి. సహాయం చేయడమే కాదు%ా% ఆపదలో అండగా ఉండటమే నిజమైన నాయకత్వ లక్షణమని ఈ చర్య మరోసారి నిరూపించింది.

# హాస్టల్ విద్యార్థులపై ఆరోగ్య బాధ్యతలేనట్లేనా

**→రాజ్యాలు మారిన విద్యార్థుల భవిష్యత్తు మారలేదు**



కాగజ్ నగర్ , జూలై 12,( విజన్ ఆంధ్ర) కుమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం డంపింగ్ యార్డ్ తరలించాలి, రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి... సిర్పూర్ నియోజకవర్గం లోని బలగాల ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల విద్యార్థులు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లేండుగురే శ్యామ్ రావ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కే సీ ఆర్ విద్యార్థుల కొరకు రెండు హాస్టల్ కొరకు ముపైరెండు కోట్లు ఖర్చుపెట్టి నియమించారు కాగా జిల్లా పాలనా అధికారికి

పరిసరాల్లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించడం పాటు, శుద్ధి చర్యలు, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మునుముందు రోజుల్లో మాట్లాడాల్సిన యువత నేడు జలుబు, జ్వరం, చర్మ వ్యాధులతో పోరాడుతుంటే%ా% రేపు ఈ రాష్ట్ర భవిష్యత్తు ఎవరి చేతిలో ఉంటుందని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ వల్ల పరిసరాల్లో వాతావరణం పూర్తిగా కలుషితమైందని, దుర్వాసన, దోమల ప్రభావంతో శ్వాసకోశ వ్యాధులు, మానసిక ఆందోళనలు కూడా విద్యార్థులను గట్టిగా బాదిస్తున్నాయని తెలిపారు.

హాస్టల్‌కు వెళ్లే రోడ్లు కూడా ఘోరంగా ఉండటం వల్ల వర్షాకాలంలో విద్యార్థులకు, సిబ్బందికి నడవడం సైతం కష్టంగా మారిందన్నారు. చిన్న చిన్న గుంతలు పాకలుగా మారి ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. పదే పదే ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని, ఎమ్మెల్యే హరీష్ బాబు ప్రజల పట్ల మమకారం చూపకుండా కోనప్ప వెంటే నడుస్తునన్నారు. ఇదే ప్రేమతో రూ.50 లక్షల నిధులు కూడా మంజూరు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన నిలదీశారు. పాలకులు ప్రజలకు సేవ చేయాల్సింది పోయి రాజకీయ స్నేహాలకు మించిన ప్రాధాన్యం ఇస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. గతంలో కోనప్ప ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎందుకు రోడ్ల పరిస్థితిపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గూడెం–ఖర్జవెల్లి రోడ్డుపై జరుగుతున్న రాజకీయ ఆటను బహిరంగంగా ఉతికివేశారు. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే, టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, చలో కలెక్టర్ కార్యాలయం వంటి ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఇది కేవలం విద్యార్థుల సమస్య కాదని, మొత్తం సమాజ ఆరోగ్యానికి ముప్పుగా మారిన అంశమని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యం, భద్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, పాలకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాగజ్ నగర్ మండల కన్వీనర్ పర్వతి అంజన్న, సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాం, మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, సిర్పూర్ యూత్ అధ్యక్షులు వర్మ, కోయావాగు మాజీ సర్పంచ్ అదే రాజు బీ ఆర్ ఎస్ పార్టీ కాగజ్ నగర్ టౌన్ సెక్రటరీ నాజీమ్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు చందు కామ్రే విజయ్ అదే శ్రీనివాస్ వడై సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# పోచ్చేర సబ్‌సెంటర్ తనిఖీ చేసిన డి ఎం ఎన్ హెచ్ ఓ

**→అర్హతకి మించిన వైద్యం చేసిన ఆర్ఎంపి క్లినిక్ సీజ్**

**→అనధికార వైద్యం ప్రమాదకరంయ- అధికారుల హెచ్చరిక**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం జిల్లాలోని బోథ్ మండలంలోని పోచ్చెర గ్రామ సబ్‌సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ ఎం. శ్రీధర్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. సబ్‌సెంటర్‌లో రికార్డులను పరిశీలించిన అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధులకు కచ్చితంగా సమయానికి హాజరుకావడం, అన్ని రికార్డులను సరిగ్గా నిర్వహించడం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించడం వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలతో మాట్లాడి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణపై వివరించారు. ప్రభుత్వ దవాఖానలను వినియోగించుకోవాలని, అర్హత కలిగిన వైద్యుల వద్దే వైద్యం పొందాలని సూచించారు. తదుపరి, గ్రామంలో అనధికారంగా పనిచేస్తున్న ఓ ఆర్.ఎం.పి క్లినిక్‌ను సీజ్ చేశారు. “అనధికార వైద్యులు ఎక్కువగా నొప్పి ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు, యాంటీబయాటిక్స్ వంటి మందులు వినియోగించటం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తున్నాయి,” అని అధికారులు తెలిపారు. ఆర్.ఎం.పి లకు కేవలం ప్రాథమిక వైద్యం (ఫస్ట్ ఎయిడ్) మాత్రమే అనుమతించబడిందని, ఆది దాటితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

“మీ ఆరోగ్యం మీ బాధ్యత. ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించండి. సరైన వైద్యుల దగ్గర మాత్రమే చికిత్స తీసుకుని ఆరోగ్యంగా ఉండండి” అని అధికారులకు, ప్రజలకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన విజయ్ కుమార్ రెడ్డి



బాన్సువాడ జులై 12 (విజన్ ఆంధ్ర). సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం నసురుల్లాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బాన్సువాడ నియోజకవర్గం లో ని నసురుల్లబాద్ మండలం హాజీపూర్, సంగం, నసురుల్లబాద్ గ్రామాల కు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాన్సువాడ నియోజకవర్గం, మజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కృషితో సుమారు నాలుగు లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అర్గె అంజయ్య కిషన్, భాస్కర్, రుప్సింగ్, సిరీ తదితరులు పాల్గొన్నారు.

## భూక్య జాన్సన్ నాయక్ నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరయిన- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ శనివారం ఖానాపూర్‌లో నిర్వహించిన మేగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా .. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. జాన్సన్ నాయక్ నిర్వహించిన జాబ్ మేళను అభినందిస్తూ జాన్సన్ ని ఎమ్మెల్యేలు అనిల్ జాధవ్ మరియు కోవ లక్ష్మీ లు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ.... యువకులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సేవ చేయడానికి పదవులు అక్కర్లేదు అన్న దానికి ఉదాహరణకు జాన్సన్ నాయక్ ప్రత్యేక్షం అని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడం అనేది గొప్ప విషయమని తప్పకుండా మరికొన్ని రోజుల్లో బోథ్ నియోజకవర్గంలో కూడా జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

## భారతీయ విద్యార్థులను ఆహ్వానించిన బ్రిటీష్ కౌన్సిల్

హైదరాబాద్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : యుకెలో అంతర్జాతీయంగా విద్యా అవకాశాలు, కల్చరల్ ఎక్స్ఛేంజ్ సంస్??ంగా విద్యా అవకాశాలు, కల్చరల్ ఎక్స్ఛేంజ్ సంస్లను భారత కాలమానం ప్రకారం జూలై 29 మ.3 నుంచి సా.5 వరకు జరిగే స్టడీ యుకె ప్రీ–డిపార్చర్ బ్రీఫింగ్ లో పాల్గొనడానికి ఆహ్వానిస్తోందని బ్రిటీష్ కౌన్సిల్ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ వర్చువల్ ఈవెంట్ యూకే ఉన్నత విద్యా సంస్థలో చదువుకోవడానికి ఆఫర్ పొందిన విద్యార్థుల కోసం రూపొందించబడిందని తెలిపారు.

## భారతీయ విద్యార్థులను ఆహ్వానించిన బ్రిటీష్ కౌన్సిల్

హైదరాబాద్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : యుకెలో అంతర్జాతీయంగా విద్యా అవకాశాలు, కల్చరల్ ఎక్స్ఛేంజ్ సంస్థ బ్రిటిష్ కౌన్సిల్ భారతదేశం నుండి విద్యార్థులను భారత కాలమానం ప్రకారం జూలై 29 మ.3 నుంచి సా.5 వరకు జరిగే స్టడీ యుకె ప్రీ–డిపార్చర్ బ్రీఫింగ్ లో పాల్గొనడానికి ఆహ్వానిస్తోందని బ్రిటీష్ కౌన్సిల్ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ వర్చువల్ ఈవెంట్ యూకే ఉన్నత విద్యా సంస్థలో చదువుకోవడానికి ఆఫర్ పొందిన విద్యార్థుల కోసం రూపొందించబడిందని తెలిపారు.

# చట్టం ద్వారా సమాచారం సేకరించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ఆర్టిఐ ద్వారా అక్రమ దందాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.
- ఆర్టిఐ సమాచారంతో బ్లాక్మెయిలింగ్ దందాల పై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు ను దుర్వినియోగ పరిస్తే కేసులు నమోదు

సమాచారంతో బ్లాక్మెయిలింగ్ దందా

- బ్లాక్మెయిలింగ్ దందాల నిర్మూలనకు ప్రత్యేక బృందం ఏర్పాటు.
- ఇదివరకే ఆదిలాబాద్ పట్టణంలో రెండు కేసులు నమోదు.

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) సమాచార హక్కు చట్టం ప్రతిష్టాత్మకంగా ప్రజలు ప్రతి ఒక్కరికి సమాచారం అందించడానికి రూపొందించబడిన చట్టం దీనిని అడ్డుగా పెట్టుకొని కొందరు దందాలకు పాల్పడుతున్నారని జిల్లా పోలీస్ యంత్రాంగం వారిపై కఠిన చర్యలతో అడ్డుకునే దిశగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డ ఇదివరకే ఆదిలాబాద్ పట్టణంలో రెండు కేసులు నమోదైనట్టు అందులో శనివారం నమోదైన కేసులో సోమరవి మరియు డివిఆర్ ఆంజనేయులు లపై కేసు నమోదు అయిన విషయం అదే విధంగా ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రైవేట్ స్కూలు నందు బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడిన షేక్ యూసఫ్, ఎండి అర్షద్, షేక్ సమద్ ముగ్గురిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు, అధికారులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్లాక్ మెయిల్ దందాల బాధితులకు జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్టిఐ సమాచారం అత్యధికంగా సేకరించిన వారిపై ప్రత్యేక బృందం ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. బ్లాక్మెయిల్ బాధితులు, ఎక్స్టార్షన్ బాధితులు, అనవసరంగా డబ్బులు ఇచ్చినవారు జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని కి సంప్రదించాలని పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇస్తూ, నిందితులపై తగు చర్యలను తీసుకుంటుందని తెలియజేశారు.

# మాజీ జెడ్పిటీసీకి పరామర్శ

ముధోల్:12జూలై( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన ముధోల్ మాజీ జడ్పిటీసీ లక్ష్మి నర్సాగౌ డ్ను శనివారం మండలంలోని తరోడ గ్రామంలో తన నివాసం లో ఎమ్మెల్యే రామారావు పటే ల్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ లు పరామర్శించారు. ఇటీవలే హైదరాబాద్ పట్టణం లో గుండె సంబంధిత చికిత్స చేసుకోవడం తో ఎమ్మెల్యే, ఎం పీ ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నాయకులు తదితరులున్నారు

## తాంసి బి శివంబి కేశవ ఆలయ మరమ్మతులకు నిధులు మంజూరు చేయించి ప్రొసీడింగ్ అందజేసిన - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో గల శ్రీ శివంబి కేశవ ఆలయంలో కాంపౌండ్ వాల్, కిచెన్,రూమ్స్ నిర్మణాలకు మొదటి దశలో రూ. 25 లక్షలు మంజూరు చేయించి శనివారం నెరడిగొండ మండల కేంద్రంలో ప్రొసీడింగ్ కాపీని ఆలయ సబ్యులకు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ . ఈ సందర్భంగా పొచ్చన్న మహరాజ్ ని సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే కి ఆలయ సభ్యులు ఎమ్మెల్యే ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మహేందర్ తదితరులు ఉన్నారులి

# 'పట్నం' నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం

- అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు
- మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.8.46 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం




ఇబ్రహీంపట్నం, జూలై 12 (విజన్ ఆంధ్ర ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాన్నెగూడ, రాగన్నగూడ, కమ్మగూడ, రూ. 8.46 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ......ప్రతి గ్రామం, పట్టణం అభివృద్ధి చెందడమే ప్రాధాన్యతగా ముందుకు పోతున్నామని తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అభివృద్ధి వేగవంతంగా ముందుకు సాగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అభివృద్ధిలో ఎక్కడ కూడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేస్తున్నట్లు వివరించారు. అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా ప్రాంతం యొక్క ఆర్థిక, సామాజిక పురోగతికి దోహదపడతాయన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడం తమ కర్తవ్యమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మా శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కీర్తన, గుండా భాగ్యమ్మ ధనరాజ్, హరిత యాదగిరి, మేతరి అనురాధ దర్శన్, శ్యామల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకుసొంతింటికలనెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

## నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

నేను కొండపల్లి జూలై 12 విజన్ ఆంధ్ర ప్రతినిధి: నేలకొండపల్లి మండల పరిధిలోనిసదాశివాపురం గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇంటిని శనివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని సీతారాములు చెప్పారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని. అయినా ప్రతిపక్షాలు విమర్శించడం మానడం లేదని వారు అభివృద్ధిని చూడకుండా విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని సీతారాముడు ఆరోపించారు. ప్రతిపక్షం కళ్ళుండి చూస్తే అభివృద్ధి కనబడుతుందని ఆయన చెప్పారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటిని నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని ఆయన సూచించారు. మీరు ఎంత త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే అంత త్వరగా ప్రభుత్వం మీకు నిధులు మంజూరు చేస్తుందని సీతారాములు చెప్పారు. ఈ కార్యక్రమంలో సదాశివ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమాల మరియన్న. మాజీ అధ్యక్షుడు దుంపల సుధాకర్. నాయకులు లక్ష్మయ్య. మేళ్లచెరువు నాగేశ్వరరావు. ఎంట్రాతి శ్రీను. నాగెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.





## ఆషాఢ బోనాలు.. దద్దరిల్లనున్న సికింద్రాబాద్

## ఆషాఢమాసంలో కీలక ఘట్టానికి వేళ అయింది.

లష్కర్లోని ఉజ్జయిని మహంకాళికి రేపు బోనాలు సమర్పించనున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు వేలాది సంఖ్యలో తరలిరానున్నారు. బోనాలతో గుడికి వచ్చే ఆడపడుచులు, సాధారణ భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఘటాల ఊరేగింపు ఉంటుంది. ఇక సోమవారం రంగం, ఫలహారం బండ్ల ఊరేగింపుతో సికింద్రాబాద్ దద్దరిల్లనుంది.

# పేదోడి కల నిజమైన వేళ



నిజామాబాద్ రూరల్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోడి సొంతిల్లు కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందజేసి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటినీ అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజ కవర్గంలోని మల్కాపూర్ (ఏ) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను రూరల్ ఎమ్మె ల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మల్కాపూర్(ఏ) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మె ల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయి.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించిందన్నారు. 10సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభు త్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు. ఉచిత కరెంట్ బిల్లు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. ఈ సమా వేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మాజీ ఐసీడీఎమ్ ఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బాగారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు ఎల్లన్న, రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మాజీ నరేష్, జనార్దన్, శ్రీనివాస్, రాంరెడ్డి, వేంకట్ రెడ్డి, కోర్వ గంగాధర్, రాజేంద్ర ప్రసాద్, మహేందర్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జర్నలిస్టులకు నివాసయోగ స్థలాలు బి ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ నగరంలో పని చేస్తున్న జర్నలిస్టులకు నివాసయోగ్యమైన ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సహకరిస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. శనివారం జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యే ను కలిశారు. నగరానికి దూరంగా కాకుండా నగర పరిసరాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. తన నియోజకవర్గ పరిధిలో అనువైన స్థలాలను గుర్తించి ఇండ్ల స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాటిచ్చారు. 81 సర్వే నెంబరు స్థలాన్ని ఇవ్వాలని జర్నలిస్టులు కోరగా భూపతిరెడ్డి సానుకులాంగ స్పందించారు. అందరికీ ఇచ్చేందుకు వీలుగా నగర పొలిమేరలో ప్రభుత్వ ఖాళీ స్థలాలు గుర్తిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఆర్డీవో కు ఆదేశాలు ఇస్తామని ఆయన అన్నారు.

## దుకాణదారులందరూ మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి

**- బి కమిషనర్ గోపు గంగాధర్**




భీమ్ గల్, జూలై 12 (విజన్ ఆంధ్ర) : భీమ్ గల్ పట్టణ దుకాణదారులందరూ తప్పనిసరిగా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. శుక్రవారం భీమ్గల్ పట్టణ కేంద్రంలో కమిషనర్ గోపు గంగాధర్ దుకాణ సముదాయాలను పర్యవేక్షించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుకాణదారులందరూ మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ వారి రూమ్ కొలతల ప్రకారం ఆన్లైన్లో లో జారీ చేయడం జరుగుతుందన్నారు. పలు దుకాణంలో ట్రేడ్ లైసెన్సులను తనిఖీ చేయడం జరిగింది మరియు నూతనంగా జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. పట్టణంలో వివిధ వార్డుల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కమిషనర్ పరిశీలించారు. బేస్మెంట్ పూర్తయిన ప్రతి ఒక్కరికి వారి అకౌంట్లో లక్ష రూపాయలు జమవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తొందరగా బేస్మెంట్ వరకు పూర్తి చేయాలన్నారు. వారి వెంట మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్ తదితరులున్నారు.

# షాకింగ్ ఘటన



బెంగళూరు: షాకింగ్ ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. కన్నడ టీవీ నటి, యాంకర్ మంజులా శ్రుతిపై ఆమె భర్త కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమె ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. జూలై 4న హనుమాన్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునేశ్వర లేఔట్లో ఈ ఘటన జరుగగా, ఇప్పుడు వెలుగుచూసింది.

సంఘటన పూర్వాపరాల ప్రకారం, 20 ఏళ్ల క్రితం శ్రుతి, అమ్రేష్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. హనుమంత్ నగర్లో అద్దె ఇంట్లో ఉండేవారు. వీరికి ఇద్దరు పిల్లలు. అయితే శ్రుతి పవర్తనపై అనుమానం కలగడంతో వారి కాపురంలో కలతలు మొదలయ్యాయి. మూడు నెలల క్రితం భర్త నుంచి వేరుపడి తన సోదరుడి ఇంటికి వెళ్లిపోయింది. హౌస్ లీజ్ విషయంలోనూ ఇద్దరి మధ్య గొడవలు ఉండటంతో హనుమాన్ నగర్ స్టేషన్లో శ్రుతి పోలీసు కంప్లెయింట్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో గత గురువారం వీరిద్దరూ రాజీపడ్డారు. ఊహించని విధంగా ఆ మరుసటి రోజే పిల్లలు కాలేజీకి వెళ్లిన సమయంలో అమ్రేష్ శ్రుతిపై దాడి చేశాడు. మొదట పెప్పర్ స్ప్రే చల్లి ఆ తర్వాత కత్తితో పక్కటెముకలు, మెకాలి పైభాగం, మెడపై పలుమార్లు దాడి చేశాడు. తలను గోడకేసి కొట్టాడు.

తీవ్రంగా గాయపడిన శ్రుతి ప్రస్తుతం విక్టోరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. హనుమంత నగర్ పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అమ్రేష్ను అరెస్టు చేసారు. శ్రుతి, అమ్రేష్ మధ్య గృహ హింసకు సంబంధించి హనుమంతనగర్ పోలీసు స్టేషన్లో రెండు కేసులు నమోదైనట్లు పోలీసులు ధ్రువీకరించారు.